ఉత్సాహంగా న్యూ ఇయర్ వేడుకలు

- కేక్‌కట్ చేసి సంబురాలు చేసుకున్న యువతీ, యువకులు
- నాగర్‌కర్నూల్‌లో సందడిగా మారిన మినీ ట్యాంక్‌బండ్

నాగర్‌కర్నూల్, జనవరి 1 : జిల్లాలో నూతన ఆంగ్ల సంవత్సరం వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకొన్నారు. బుధవారం తెల్లవారుజాము నుంచే మహిళలు ఇంటి ఎదుట రంగు రంగుల ముగ్గులు వేశారు. మహిళలు, యువతీ, యువకులు స్థానిక ఆలయాలను దర్శించుకున్నారు. నాగర్‌కర్నూల్ పట్టణంలోని శివాలయం, ఆంజనేయ స్వామి, వేంకటేశ్వర స్వామి, రామాలయాలతోపాటు నియోజకవర్గంలోని బిజినేపల్లి మండలం వట్టెం, పాలెం గ్రామాల్లోని ప్రధాన ఆలయాలైన వేంకటేశ్వర స్వామి, శ్రీపురం రంగనాయకస్వామి ఆలయాలకు భక్తులు పోటెత్తారు. జిల్లా కేంద్రంలోని మినీ ట్యాంక్‌బండ్ నూతన సంవత్సరం రోజున పిల్లలు పెద్దలతో సందడి కనిపించింది. టూరిజం శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బోటింగ్‌లో సాయంత్రం వేళలో తిరుగుతూ సెల్ఫీలు దిగుతూ ఆహ్లాదాన్ని ఆస్వాదిస్తూ ఏంజాయ్ చేశారు. యువత బోటింగ్ చేసేందుకు పోటీపడ్డారు. చిన్నారులు పార్కులో ఆటలతో అలరింపజేశారు. పెద్దలు సైతం తమ పిల్లల్ని ఆడిపిస్తూ సందడిగా గడిపారు.

కోడేరులో..

కోడేరు, జనవరి 1 : మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రజలు నూతన సంవత్సర సంబురాలు మంగళవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని లిటిల్ సోల్జర్స్ యూత్ ఆధ్వర్యంలో యువకులు కేక్‌కట్ చేసి సంబురాలు జరపుకొన్నారు. పోలీస్ స్టేషన్‌లో ఎస్సై గోకారి సిబ్బందితో కలిసి కేక్‌కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మొత్తమ్మీద మండలంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా స్థానిక పోలీసులు బందోబస్తు నిర్వహించారు. అలాగే బుధవారం ఉదయం మహిళలు వాకిట్లలో రకరకాల రంగులతో ముగ్గులను వేశారు. నూతన సంవత్సరం సందర్భంగా ఇండ్ల ల్లో పిండి వంటలు తయారు చేసుకున్నారు.

లింగాలలో..

లింగాల, జనవరి 1 : మండలంలో నూతన సంవత్సర వేడుకలను బుధవారం మండల ప్రజలు ఘనంగా జరుపుకొన్నారు. వేడుకల్లో భాగంగా మంగళవారం రాత్రి యువతీ, యువకులు, మహిళలు కాలనీల్లో డీజే సౌండ్‌తో డ్యాన్స్ చేసి కేక్‌కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ హన్మంత్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ తిరుపతయ్య మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మండలంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎస్సై నాగరాజు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు చేపట్టారు.

అమ్రాబాద్‌లో..

అమ్రాబాద్, జనవరి 1 : అమ్రాబాద్, పదర ఉమ్మడి మండలాల్లో బుధవారం నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం రాత్రి 2024 సంవత్సరానికి యువత కేరింతలతో వీడ్కోలు పలికింది. అదేవిధంగా 2025 నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ కేక్‌కట్ చేశారు. బుధవారం ఉదయం మహిళలు ఇళ్ల ముంగిట్లో రంగురంగుల ముగ్గులు వేశారు. అనంతరం ఆలయాల్లో పూజలు నిర్వహించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకొన్నారు.

వెల్దండలో..

వెల్దండ, జనవరి 1 : మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాల్లో 2025 నూతన సంవత్సర వేడుకలను ప్రజలు నూతన ఉత్సాహాలతో జరుపుకొన్నారు. గ్రామాల్లో యువతీ, యువకులు నూతన సంవత్సరం ప్రారంభంకావడంతో మంగళవారం అర్ధరాత్రి 12గంటలకు కేక్‌కట్ చేసి సంబురాలు జరుపుకొన్నారు. పటాకులు కాల్చి సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. బుధవారం ఉదయాన్నే మహిళలు తమ ఇళ్ల ఎదుట రంగురంగుల ముగ్గులతో నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. ఒకరినొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకొన్నారు.

నాగర్‌కర్నూల్ : ట్యాంక్‌బండ్ వద్ద పార్కులో ఆడుతున్న చిన్నారులు

చారకొండలో..

చారకొండ, జనవరి 1 : మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకొన్నారు. మండలంలోని సిరుసనగండ్ల సీతారామచంద్రస్వామి ఆలయంలో నూతన సంవత్సరం పురస్కరించుకొని భక్తులు పూజలు చేశారు. మహిళలు తమ ఇండ్ల ఎదుట రంగురంగుల ముగ్గులు వేశారు.

తిమ్మాజిపేటలో..

తిమ్మాజిపేట, జనవరి 1 : తిమ్మాజిపేట మండలంలో నూతన సంవత్సరం వేడుకలు మంగళవారం రాత్రి అంబరాన్నంటాయి. కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ పలు గ్రామాల్లో యువతీ, యువకులు కేక్‌లు కట్ చేసి సంబురాలు జరుపుకొన్నారు. బుధవారం ఉదయం కొత్త సంవత్సరం సందర్భంగా అప్పాజిపల్లి, ఆవంచ, తిమ్మాజిపేట ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

సోమశిలలో..

కొల్లాపూర్ రూరల్, జనవరి 1 : నూతన సంవత్సరం 2025 సందర్భంగా బుధవారం కొల్లాపూర్ మండలం సోమశిల కృష్ణానది ఒడ్డున వెలిసిన శ్రీలలితాదేవి సోమేశ్వరస్వామి దర్శనానికి ప్రజలు అధిక సంఖ్యలో విచ్చేసి లలితాదేవికి ప్రత్యేక పూజలు చేశారు. మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రత్యేక చొరవ తీసుకొని ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని ప్రజలు కోరారు.

కల్వకుర్తిలో..

కల్వకుర్తి రూరల్, జనవరి 1 : కల్వకుర్తి మండలంలోని ఆయా గ్రామాల్లో మంగళవారం రాత్రి న్యూ ఇయర్ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని యూత్ సభ్యులు న్యూయర్ వేడుకలను పురస్కరించుకొని కేకులు కట్ చేసి సౌండ్ బాక్సులు ఏర్పాటు చేసుకొని డాన్స్ చేస్తూ సంబురాలు చేసుకొన్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసుకొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. బుధవారం నూతన సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ మహిళలు తమ గృహాల ఎదుట చక్కటి రంగవల్లులు తీర్చిదిద్దారు. అనంతరం ఆయా ఆలయాలకు వెళ్లి పూజలు చేసి మొక్కులు చెల్లించుకొన్నారు.

చారకొండలో ఇండ్ల ఎదుట ముగ్గులు చేస్తున్న మహిళలు

వెల్దండలో న్యూ ఇయర్ సంబురాలు జరుపుకొంటున్న ప్రజలు

నాగర్‌కర్నూల్ : చెరువులో బోటింగ్ చేస్తున్న యువతీ, యువకులు

కేటీఆర్, హరీశ్‌రావు, కవితకు శుభాకాంక్షలు

- హైదరాబాద్‌లో కలిసిన పలువురు బీఆర్ఎస్ నేతలు

మాజీ మంత్రి కేటీఆర్‌ను కలిసిన బీఆర్ఎస్ నేత అభిలాశ్‌రావు, ఆర్ఎస్పీ

వెల్దండ/వంగూరు, జనవరి 1 : నూతన సంవత్సరం సందర్భంగా హైదరాబాద్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు, ఎమ్మెల్సీ కవితలను పలువురు బీఆర్ఎస్ నేతలు బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని శాలువాలతో సన్మానించి, పూల బొకే అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్ఎస్ నేత అభిలాశ్‌రావు మాజీ మంత్రి కేటీఆర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వెల్దండ మండలం అజిలాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు సిద్ధగోని రమేశ్‌గౌడ్ మాజీ మంత్రి కేటీఆర్, ఎమ్మెల్సీ కవితను మర్యాద పూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని వారి నివాసంలో బుధవారం ఇరువురిని కలిసిన రమేశ్‌గౌడ్ వారికి శాలువా కప్పి, బొకే అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా వంగూరు మండలం కోనేటిపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నేత కోట్ల ప్రశాంత్‌రావు హైదరాబాద్‌లో మాజీ మంత్రి హరీశ్‌రావును బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు పేర్కొన్నారు.

వంగూరు : మాజీ మంత్రి హరీశ్‌రావును కలిసిన బీఆర్ఎస్ నేత ప్రశాంత్‌రావు

వెల్దండ : కేటీఆర్, కవితను కలిసిన రమేశ్‌గౌడ్

హాస్టల్‌లో సమస్యలు పరిష్కరించాలి

బిజినేపల్లి, జనవరి 1 : సంక్షేమ హాస్టళ్లలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని బీసీ జాగృతి సేనా వ్యవస్థాపకుడు కృష్ణయాదవ్ అన్నారు. బుధవారం మండలంలోని పాలెం సాంఘిక సంక్షేమ హాస్టల్‌ను సందర్శించారు. అక్కడ ఉన్న సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రహరీ లేక పోవడంతో విద్యార్థులకు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పేర్కొన్నారు. 110 విద్యార్థులున్నా హాస్టల్‌లో సరిపడా మరుగుదొడ్లు లేవన్నారు. దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సభ్యులు వెంకటేశ్, శివ, అజయ్, విష్ణు, దత్తు, శివకృష్ణ పాల్గొన్నారు.

సివిల్ సప్లయి హమాలీ రేట్ల ఒప్పందం అమలు చేయాలి

సమావేశంలో పాల్గొన్న హమాలీల యూనియన్ నాయకులు

నాగర్‌కర్నూల్ రూరల్, జనవరి 1 : సివిల్ సప్లయ్ హమాలీల దిగుమతి, ఎగుమతి రేట్ల ఒప్పందంలో జీవో విడుదల చేసి పెరిగిన రేట్లకను గుణంగా ఏరియర్స్ చెల్లించాలని సివిల్ సప్లయ్ కార్మికులు నిరవధిక సమ్మె చేయనున్నారని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బాలయ్య బుధవారం తెలిపారు. జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో జిల్లా హమాలీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పౌరసరఫరాల సంస్థ జేసీసీ హమాలీల వేతన ఒప్పందాన్ని వెంటనే అమలుపర్చక పోవడంతో జనవరి 1 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా సివిల్ సప్లయ్ హమాలీలందరూ సమ్మెలోకి వెళ్లాల్సి వచ్చిందన్నారు. హమాలీల హమీలన్నీ అమలుపర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు పర్వతాలు, నాయకులు గోపాల్, రవి, చంద్రయ్య, వెంకటయ్య, శంకరయ్య, కృష్ణయ్య పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఏఎస్సైకి గాయాలు

తిమ్మాజిపేట, జనవరి 1 : మండల కేంద్రంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఏఎస్సైకి గాయాలయ్యాయి. స్థానికులు వివరాల మేరకు మండల కేంద్రానికి చెందిన గుణవర్ధన్ తన వ్యవసాయ పొలం వద్దకు బైక్‌పై వెళ్లి వస్తుండగా, వేనుక నుంచి వస్తున్న కారు ఢీ కొట్టడంతో ఆయన కాలు ఫ్యాక్చర్ అయినట్లు తెలిపారు. అతడిని జడ్చర్ల, అక్కడి నుంచి హైదరాబాద్‌కు తరలించినట్లు స్థానికులు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

EDUCATION
★రెగ్యులర్ & డిస్టెన్స్: డిగ్రీ, PG, B.Tech, ఫార్మసీ, GNM, నర్సింగ్, B.Ed, B.P.Ed, MBA. Dr. J S అకాడమి (ISO 9001 : 2015 సర్టిఫైడ్). ఫోన్: 8866977112
NT-337305

WANTED
★ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్లను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. 8977639662 / 8977639663.
NT-338992-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

కేజీబీవీ విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ

దుప్పట్లు పంపిణీ చేస్తున్న నాయకులు

తెలకపల్లి, జనవరి 1 : కొత్త సంవత్సరంలో వేడుకలకు దూరంగా ఉండి ఆదా చేసిన డబ్బులతో హాస్టల్‌లో ఉంటున్న విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేయాలని బీఆర్ఎస్ నేత మాజీ మంత్రి హరీశ్‌రావు ఇచ్చిన పిలుపు, మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి చేసిన సూచన మేరకు బుధవారం బీఆర్ఎస్ నాయకులు బాలికలకు దుప్పట్లు పంపిణీ చేశారు. మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో 230 మంది బాలికలకు సొంత డబ్బులతో కొనుగోలు చేసిన దుప్పట్లను వారికి అందజేశారు. ప్రభుత్వం హాస్టళ్లలో వసతులు కల్పించడంలో పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ప్రదీప్ అన్నారు. దుప్పట్లు లేక హాస్టల్ విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను గ్రహించి హరీశ్‌రావు దుప్పట్లు అందజేయాలని సూచించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రవీంద్రనాథ్‌రెడ్డి, సింగిల్‌విండో వైస్‌చైర్మన్ రాందేవ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ వేణుగోపాల్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్‌యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఉస్సేని, నాయకులు జైపాల్‌రెడ్డి, వెంకటస్వామి, తారాసింగ్, రాం చంద్రారెడ్డి, విద్యార్థులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పేద కుటుంబానికి ఆర్థిక సాయం

అచ్చంపేటటౌన్, జనవరి 1 : అచ్చంపేట నియోజకవర్గంలోని ఉప్పునుంతల మండలం పెద్దాపూర్‌లో పోలమోని బొందయ్య అనారోగ్యంతో మృతిచెందడంతో పేద కుటుంబానికి పెద్దాపూర్ మొహరం గ్రూప్ కమిటీ సభ్యులు రూ.6500లు ఆర్థిక సాయాన్ని బుధవారం అందజేశారు. అదేవిధంగా బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కొత్త రవీందర్ రావు రూ.5వేలు, 50 కిలోల బియ్యం అందజేశారు. ఆర్థిక సాయం చేసిన వారిలో జావిద్, చిల్కేశ్వరం, శ్రీను, అనిల్, సాయికృష్ణగౌడ్, మధుయాదవ్, బీఆర్ఎస్ నాయకులు శ్రీధర్ రావు, గెలువయ్య, స్కైలాబ్, సాయిబాబు, నరేందర్ ఉన్నారు.

సేవలు ఆదర్శంగా నిలవాలి

నాగర్‌కర్నూల్, జనవరి 1 : సేవా కార్యక్రమాలను విస్తృతం చేసి వాసవీక్లబ్ అందరికీ ఆదర్శంగా నిలవాలని వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ రాజేశ్, గవర్నర్ రాధాకృష్ణ కోరారు. బుధవారం జిల్లా కేంద్రంలోని వాసవీ కన్యకాపర మేశ్వరి ఆలయంలో క్లబ్ నూతన కమిటీ రూపొందించిన నూతన సంవత్సరం క్యాలెండర్‌ను వారు ఆవిష్కరించారు. కార్యక్రమంలో వాసవీక్లబ్, వనితాక్లబ్ సభ్యులు ఉన్నారు.

గుర్తుతెలియని శవం లభ్యం

ఊర్కొండ, జనవరి 1 : గుర్తుతెలియని శవం లభ్యమైన ఘటన మండల కేంద్రంలోని 167 జాతీయ రహదారిపై బంధోజీ హోటల్ సమీపంలో బుధవారం గుర్తుంచినట్లు ఎస్సై వీరబాబు తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల మేరకు ఉదయం 6 గంటల ప్రాంతంలో స్థానికులు గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందినట్లు తెలుపడంతో ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని కల్వకుర్తి ప్రభుత్వ దవాఖానకు తరలించినట్లు ఎస్సై తెలిపారు. వివరాలకు 8712657754ను సంప్రదించాలన్నారు.

మాజీ ఉప సర్పంచ్‌కు ఘన నివాళి

వెల్దండ, జనవరి 1 : మండలంలోని చెదురుపల్లి గ్రామ మాజీ ఉప సర్పంచ్, రావిచెట్టు బావితండా సీనియర్ నాయకుడు కీమ్యానాయక్ మంగళవారం అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సీవోవో సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి బుధవారం మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. కీమ్యా మృతితో తండాలో విషాదఛాయలు అలుముకున్నాయి.

నేటి విద్యార్థులే భావిభారత పౌరులు

కస్తూర్బాగాంధీ విద్యార్థులతో రిటైర్డు డీఈవో విజయ్‌కుమార్

తాడూరు, జనవరి 1 : ప్రస్తుతం పాఠశాలల్లో కళాశాల్లో యూనివర్సిటీల్లో విద్యాభ్యసిస్తున్న విద్యార్థులందరూ రాబోయే తరాలకు భావిభారత పౌరులుగా ఎదిగి దేశ ఔన్నత్యాన్ని పెంపొందించేలా ముందుకెళ్లాలని రిటైర్డు డీఈవో విజయ్‌కుమార్ అన్నారు. బుధవారం ఆయన చేపట్టిన సత్యశోధన పాదయాత్ర తాడూరు మండల కేంద్రానికి చేరుకున్నది. దీంతో ఎంపీడీవో బ్రహ్మచారి, ఎంఈవో శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో కస్తూర్బా బాలికల వసతి గృహం విద్యార్థులతో ఆయన నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ యాత్ర కల్వకుర్తి మీదుగా కొనసాగనున్నదన్నారు.

వృద్ధుల పింఛన్‌ను విడుదల చేయాలి

అచ్చంపేటటౌన్, జనవరి 1 : వృద్ధుల పింఛన్ వెంటనే విడుదల చేయాలని సీనియర్ సిటిజన్ సంఘం అచ్చంపేట అధ్యక్షుడు పాపిశెట్టి కృష్ణయ్య డిమాండ్ చేశారు. బుధవారం అచ్చంపేటలో విలేకరులతో ఆయన ఆవేదన వ్యక్తం చేశాడు. కేవలం పింఛన్‌పై ఆధారపడి జీవనం సాగిస్తున్న వృద్ధులపట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. ప్రతి నెలా మెడిసిన్ ఇంటి నిర్వహణ ఖర్చులకు వృద్ధులు పింఛన్‌పై ఆధారపడతారని పేర్కొన్నారు. ప్రభుత్వం నవంబర్, డిసెంబర్ పింఛన్ సొమ్ముపై నిర్లక్ష్యం చేయడంతో వివిధ గ్రామాల్లోని వృద్ధులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రతి నెలా ఒకటో తేదీన గత ప్రభుత్వం రూ.2వేలు ఇచ్చేదని ప్రస్తుత ప్రభుత్వం రూ.4వేలు ఇస్తామని, కనీసం రూ.2వేలు కూడా ఇవ్వడం లేదన్నారు. ప్రతి నెల ఒకటో తేదీన పింఛన్ సొమ్ము విడుదల చేస్తే బాగుంటుందని పేర్కొన్నారు.

తల్లిదండ్రుల మృతితో అనాథలైన పిల్లలు

వెల్దండ, జనవరి 1 : మండలంలోని రాచూర్ గ్రామానికి చెందిన చెట్ల కాశన్న బుధవారం అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో అతడి నలుగురు పిల్లలు అనాథలయ్యారు. గతంలో తల్లి మృతి చెందగా, తండ్రి కూడా మృతి చెందాడంతో ముగ్గురు కూతుళ్లు, ఓ కుమారుడు అనాథలా మారారని గ్రామస్తులు పేర్కొన్నారు.

పిల్లలు దిక్కుతోచని స్థితిలో ఉన్న చిన్నారులను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

బావిలో పడిన ట్రాక్టర్ : తప్పిన ప్రమాదం

కోడేరు, జనవరి 1 : యాసంగి పరినాటు వేసేందుకు పొలంలో కరిగెట చేస్తుండగా పక్కనే ఉన్న వ్యవసాయ బావిలో ప్రమాదవశాత్తు ట్రాక్టర్ పడిన ఘటన మండలంలోని నాగులపల్లి గ్రామ శివారులో బుధవారం చోటు చేసుకున్నది. గ్రామస్తుల కథనం మేరకు నాగులపల్లి గ్రామానికి చెందిన తెలుగు శాంతయ్య తన వ్యవసాయ పొలంలో యాసంగి సీజన్‌కు గానూ వరి నాట్లు వేయడానికి ట్రాక్టర్‌తో బుధవారం కరిగెట చేస్తున్నాడు. అయితే పక్కనే వ్యవసాయ బావి ఉండడంతో ట్రాక్టర్ అదుపుతప్పి ప్రమాదవశాత్తు బావిలో పడింది. ట్రాక్టర్‌ను నడుపుతున్న శాంతయ్య ట్రాక్టర్ నుంచి కిందకి దూకడంతో ప్రమాదం నుంచి తప్పించుకున్నట్లు తెలిపారు. కాగా బావిలో పడిన ట్రాక్టర్‌ను జేసీబీ సహాయంతో బయటికి తీసినట్లు తెలిపారు.

రవిప్రకాశ్‌కు సన్మానం

బల్మూరు, జనవరి 1 : మండలంలోని మైలారం గ్రామానికి చెందిన రవి ప్రకాశ్ భారత విద్యారత్న అవార్డు రవడంపై బుధవారం అచ్చంపేట ప్రాంతానికి చెందిన స్నేహితులు, బంధువులు, మిత్రులు ఆయన నివాసంలో శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. నల్లమల ప్రాంతానికి చెందిన ప్రకాశ్ అవార్డు రవడం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కిశోర్ శర్మ, శ్రీకాంత్‌రావు, వెంకట్ రావు, వేణుగోపాల్, ఉన్నారు.

మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు

లింగాల, జనవరి 1 : మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని ఎస్సై నాగరాజు అన్నారు. బుధవారం మండలంలో వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడపడంతో ప్రమాదాలు అధికంగా జరిగుతున్నాయన్నారు. మైనర్ బాల బాలికలకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరమని, మైనర్లు వాహనాలు నడిపితే తల్లిదండ్రులపై కేసునమోదు చేయడంతో పాటు జరిమానా విధించడం జరుగుతుందని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు వాహన ధ్రువీకరణ, డ్రైవింగ్ లైసెన్సు తప్పకుండా అందుబాటులో ఉంచుకోవాలన్నారు.

ఎత్తం గట్టుపై విద్యుత్ బల్బుల ఏర్పాటు

కోడేరు, జనవరి 1 : మండలంలోని ఎత్తం గ్రామ శివారులో ఉన్న ఎత్తం గట్టుపైకి ఎత్తం గ్రామానికి చెందిన యువకులు తమ సొంత డబ్బులతో బుధవారం విద్యుత్ బల్బులను ఏర్పాటు చేశారు. కోడేరు మండలం ఎత్తం గ్రామ శివారులో సుమారు 2వేల అడుగుల ఎత్తులో ఎత్తం గట్టు ఉన్నది. ఈ గట్టుపై ప్రతి ఏటా సంక్రాంతి పండుగ సందర్భంగా గట్టుపై వెలసిన రామలింగేశ్వర స్వామి ఉత్సవాలు మూడు రోజులపాటు కొనసాగుతాయి. గట్టుపైన ఎత్తైన కొండల మధ్య భారీ వృక్షాలను దాటుకుంటు ప్రజలు వెళ్తుంటారు. భక్తులు వెళ్లే దారిలో చీకటి ఉండకుండా వెళుతురు కోసం ఎత్తం గ్రామానికి చెందిన మండ్ల తిరుపతి, నరేశ్, మహేశ్, రాజేశ్ అనే యువకులు తమ సొంత డబ్బులు రూ.10వేలు ఖర్చు చేసి వంద విద్యుత్ బల్బులు ఇతర సామగ్రిని తెప్పించి ఏర్పాటు చేయించారు. యువకులు గట్టు పై విద్యుత్ బల్బులను అమర్చడంతో గ్రామస్తులు వారిని అభినందిస్తున్నారు.

ఆరుతడి పంటలకు నీటి విడుదల

చెరువు వద్ద నీటిని విడుదల చేస్తున్న నాయకులు

చారకొండ, జనవరి 1: మండలంలోని చారకొండ పెద్ద చెరువు కింద ఉన్న వ్యవసాయ పొలాలకు రైతులు ఆరుతడి పంటలు సాగు చేసేందుకు బుధవారం నీటిని మాజీ జెడ్పీటీసీ వెంకట్‌గౌడ్, స్థానిక నాయకుడు బాల్‌రాం గౌడ్ రైతులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెరువు కింద వ్యవసాయ పొలాలు ఉన్న రైతులు పంటలు సాగు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు లక్ష్మణ్, నర్సింహారెడ్డి, నాయకులు శంకర్ గౌడ్, గణేశ్, శివ, యాదయ్యగౌడ్, సత్తార్, రవీందర్ గౌడ్, రైతులు పాల్గొన్నారు.

ఘనంగా భీమాకోరేగావ్ విజయ్ దివస్

నాగర్‌కర్నూల్ రూరల్, జనవరి 1 : జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద భీమాకోరేగావ్ విజయ్ దివస్‌ను అంబేద్కర్ ఐడియాలజీ మిషన్(ఏఐఎం)ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో మద్దిలేటి, శోభన్, కృష్ణయ్య, చంద్రయ్య, గోవర్ధన్, వెంకటస్వామి, చెన్నయ్య, రాము, నర్సింహ, శివకుమార్ పాల్గొన్నారు.